క్లుప్తంగా

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసు

సిర్పూర్(టి): మండల కేంద్రంలో నంబర్ ప్లేట్లు లేకుండా ద్విచక్రవాహనాలను నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కమలాకర్ గురువారం తెలిపారు. వివరాల ప్రకారం మానెపల్లి రాజు, చన్కపురె భగీరథ అనే ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా రెండు ద్విచక్ర వాహనాలను నంబర్ ప్లేట్లు, ధ్రువపత్రాలు లేకుండా నడుపుతుండటంతో ద్విచక్రవాహనాలను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

పెంచికల్‌పేట్: విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంచికల్‌పేట్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం విజయ నిర్మల అన్నారు. గురువారం సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు యోగా, చిత్రలేఖనం అంశాలపై ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట సీఆర్‌పీ శ్యాంసుందర్ ఉన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి సన్మానం

కెరమెరి: మండలంలోని మోడి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 530 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన చిన్నసాకడ గ్రామానికి చెందిన పెందోర్ గీతాంజలిని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట నాయకులు సెడ్మకి తుకారాం, ఆడ ఆనంద్, సిడాం భీంరావు, కినక సకారాం, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, పెందోర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కెరమెరి: మండలంలో ఏ సమస్య ఉన్నా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుకర్ అన్నారు. గురువారం మండలంలోని చౌపన్‌గూడ గ్రామంలో ఆదివాసీలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంఘవిద్రోహ శక్తుల దరి చేరవద్దని పేర్కొన్నారు. యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అక్కడి యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సైని సన్మానించారు.

నేటి నుంచి దరఖాస్తుల పరిశీలన

లింగాపూర్: యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థుల దరఖాస్తులను మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నేటి నుంచి పరిశీలించనున్నారు. ఈనెల 7 వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2న చిన్న దంపూర్, లొద్దిగూడ, కీమానాయక్‌తండా, చోర్‌పల్లి, పిట్టగూడ, 3న గుమ్నూర్(బి), జాములీధర, కంచన్‌పల్లి, గుమ్నూర్(కే), 5న కొత్తపల్లి, మోతిపటార్, ఎల్లాపటార్, 6న లింగాపూర్, 7న మామిడిపల్లి, పిక్లాతండా దరఖాస్తులను పరిశీలించనున్నారు. మండలంలో ఎస్టీ కార్పొరేషన్‌కు 592, ఎస్సీ కార్పొరేషన్‌కు 27, బీసీ కార్పొరేషన్‌కు 75, మైనార్టీ కార్పొరేషన్‌కు 26 మొత్తంగా 720 దరఖాస్తులు వచ్చాయి.

కోతుల దాడి.. ఒకరికి గాయాలు

కౌటాల: మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి నిత్యశ్రీపై బుధవారం సాయంత్రం కోతులు దాడి చేశాయి. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక ప్రగతి కాలనీలోని ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న సమయంలో నిత్యశ్రీపై కోతులు దాడిచేసి చేతులు, మొఖంపై గాయపర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా.. పీహెచ్‌సీలో మందులు అందుబాటులో లేవని వైద్యం చేయడానికి వైద్య సిబ్బంది తిరస్కరించారని తెలిపారు. సిర్పూర్(టి)లోని సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

రెబ్బెన: మండలంలోని గోలేటి ఎక్స్‌రోడ్ వద్ద గురువారం రాత్రి శ్రీ సేవాలాల్ చారిటబుల్ ట్రస్ట్, గోలేటి యువత సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దీక్ష గురు ప్రేమ్‌సింగ్ మహరాజ్, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు, సింగరేణి కార్మికులకు అందుబాటులో ఉండేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామపెద్దలు, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌పై రైతులకు అవగాహన

దహెగాం: మండలంలోని గిరవెల్లిలో గురువారం రైతులకు ఆయిల్‌పామ్ పంటల సాగు పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి చేసి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఆయిల్ పామ్ మొక్కలను అందిస్తుందని తెలిపారు. ఆయిల్‌పామ్‌లో పంటలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఈవో సుస్మిత, రమేష్, రైతులు పాల్గొన్నారు.

మూగ వేదన..!

- వన్యప్రాణులకు నీటి గోస
- జనావాసాల్లోకి అడవి జంతువులు
- వీధికుక్కల దాడుల్లో మృత్యువాత
- పట్టించుకోని అధికారులు



ఇటీవల కౌటాలలో వీధి కుక్కల దాడిలో మృతి చెందిన దుప్పి

కౌటాల: జిల్లాలో వేసవి తాపం పెరిగిపోతుంది. నీటి గుంటలు ఒక్కొక్కటిగా ఎండిపోతున్నాయి. వీటిపై ఆధారపడ్డ మూగజీవులు గుక్కెడు నీటి కోసం అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. తెలంగాణలో అడవుల జిల్లాగా పేరున్న కుమురం భీం అడవుల్లో ఎండాకాలం జింకలు, వన్యప్రాణులు, ఇతర మూగజీవాలకు తాగునీరు దొరకడం కష్టంగా మారింది. వేసవిలో వన్యప్రాణులకు తాగునీరు అందించేందుకు గతంలో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు (సాసర్‌పిట్స్) నిర్వహణ సరిగా లేక నిరుపయోగంగా మారాయి. వేసవి ఎండలు క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో దాహార్తి తీర్చుకునేందుకు జంతువులు గ్రామాల్లోకి వస్తున్నాయి. వీధి కుక్కల బారిన పడి గత కొద్ది రోజుల్లో రెండు జింకలు మృత్యువాత పడడం గమనార్హం. ఏటా జిల్లాలో దుప్పులు, జింకలు వీధి కుక్కల దాడిలో మృతి చెందుతున్నాయి. సంబంధిత అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఎన్నో రకాల జీవులు..

జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్ సరిహద్దుల్లో ప్రాణహిత, పెన్‌గంగా, వార్ధా, పెద్దవాగులు ప్రవహిస్తున్నాయి. అటవీ జంతువులు సంచరించేందుకు అనువైన ప్రాంతంగా ఉండడంతో పెద్దపులులు, జింకలు, మెకాలు, దుప్పులు, ఎలుగుబంట్లు, అడవి పందులు, సాంబార్లతో పాటు అనేక రకాల పక్షులు ఆవాసంగా చేసుకుని జీవనం సాగిస్తున్నాయి. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని సిర్పూర్(టి), పెంచికల్‌పేట్, దహెగాం, బెజ్జూర్, చింతలమానెపల్లి మండలాల్లో అత్యధిక విస్తీర్ణంలో అడవులు ఉండగా ఇక్కడ వన్యప్రాణులు మనుగడ సాగిస్తున్నాయి. కొన్నేళ్లుగా ఆవాసంగా ఏర్పాటు చేసుకున్న వన్యప్రాణులను హతమార్చడానికి వేటగాళ్లు విద్యుత్ తీగలు, ఉచ్చులు, విష ప్రయోగం, నాటు బాంబుల దాడులతో వేటాడుతున్నారు. గతంలో అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు సాసర్‌పిట్స్ ఏర్పాటు చేశారు. కానీ వీటిల్లో నీళ్లు నింపేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడంలో అటవీశాఖ అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఆడపదడపా నీళ్లు అందుబాటులో ఉంచగా.. మరికొన్ని చోట్ల అసలు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీంతో జంతువులు, పక్షులు అష్టకష్టాలు పడుతున్నాయి. అటవీశాఖ అధికారుల నిఘా అంతంత మాత్రంగానే ఉండడంతో ఈ ప్రాంతంలోని వన్యప్రాణులకు రక్షణ లేకుండా పోతోందని జంతు ప్రేమికులు వాపోతున్నారు.

ఇటీవల జరిగిన ఘటనలు..

- ఏప్రిల్ 15న కాగజ్‌నగర్ మండలం దరిగాం అటవీ ప్రాంతం నుంచి తాగునీటి కోసం గ్రామ సమీపంలోకి వచ్చిన చుక్కల దుప్పిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలై మృతి చెందింది.
- కౌటాల అటవీ ప్రాంతం నుంచి నీటి కోసం ఏప్రిల్ 26న కౌటాల గ్రామ సమీపంలోకి చుక్కల దుప్పి రాగా అక్కడే కాపు కాసి వీధి కుక్కలు దాడి చేసి దుప్పిని చంపేశాయి.
- ఏప్రిల్ 29న పెంచికల్‌పేట్ మండలం చేడ్వాయి అటవీ పరిధిలోని సార్సల గ్రామ శివారులో వీధి కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. తాగునీటి కోసం దుప్పి గ్రామ సమీపంలోకి రాగా గ్రామ సింహాలు దాడి చేసి చంపేశాయి.

కాపు కాసి.. చంపేసి..

గ్రామాల్లో వీధి కుక్కల బెడద పెరిగింది. వీధి కుక్కలు మనుషులతో పాటు వన్యప్రాణులపై దాడులు చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. అడవుల్లో వన్యప్రాణులకు నీటి వసతి లేక దాహార్తి తీర్చుకునేందుకు జంతువులు, ఇతర వన్యప్రాణులు ఊళ్లల్లోకి వస్తున్నాయి. దాహం తీర్చుకోవడానికి వచ్చే జింకల కోసం కుక్కలు కాపుకాసి మరీ వేటాడి చంపుతున్నాయి. నీటి జాడ కోసం వన్యప్రాణులు రహదారులు దాటుతూ వాహనాలు ఢీకొని వమృతి చెందుతున్నాయి. అటు వేటగాళ్ల బారిన పడి.. ఇటు వీధి కుక్కల బారిన పడి వన్యప్రాణులు మృతి చెందుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా వన్యప్రాణుల సంరక్షణపై చర్యలు తీసుకుంటున్నామని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఘనంగా మేడే వేడుకలు



కెరమెరిలో జెండా ఎగురవేస్తున్న కార్మికులు



కౌటాలలో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు



కాగజ్‌నగర్‌రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో 139వ మేడే వేడుకలను బుధవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఆవరణలో దివాకర్, మార్కెట్ కార్యాలయంలో శంకర్, సివిల్ సప్లయ్ కార్యాలయం హమాలీల ఆధ్వర్యంలో సుధాకర్ జెండాలు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయకులు చిరంజీవి, మోహన్‌బాబు, తుకారాం పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్, టీకానంద్, శ్రీకాంత్, నిఖిల్, మల్లేశ్, కృష్ణమాచారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల యూనియన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమాచారి జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. సప్త బాలకిషన్, కమలాకర్, సమ్మయ్య, దినకర్, మాట్లరాజు, నందిపద్మ, రవి, సుదర్శన్ పాల్గొన్నారు. బురుగ్గుడా విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఐఎన్‌టీయూసీ వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్, సురేశ్, రాంచందర్, కుమారస్వామి, కేదారి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ ఆధ్వర్యంలో ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. జగజంపుల తిరుపతి, రాజన్న, వీరన్న, విలాస్, ఠాగూర్ సింగ్, సమీర్, కార్మికులు పాల్గొన్నారు.

కెరమెరి: కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్‌రావు అన్నారు. మేడే సందర్భంగా గురువారం మండల కేంద్రంలో జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమంపై శ్రద్ధ వహించడం లేదన్నారు. నాయకులు తిరుసుల్లా సంతోష్, పార్ల స్వామి, అనిల్, భుజంగ్‌రావు, నగేశ్, శ్రీనివాస్, విజయ్, రాజు, మల్లేశ్, వెంకటి తదితరులు ఉన్నారు.

బెజ్జూర్: కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాలతోనే హక్కులను సాధించుకోవచ్చన్నారు. యూనియన్ మండల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

లింగాపూర్: మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు ఘనంగా మేడే జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్మికుల సంఘం అధ్యక్షుడు జాదవ్ విజేశ్ జెండా ఆవిష్కరించారు.

ఆసిఫాబాద్: మండలంలోని బూర్గుడ సబ్‌స్టేషన్ ఆవరణలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ఎమ్మాజీ సతీశ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటంలో ఐఎన్‌టీయూసీ మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్, రామకృష్ణ, కంపెనీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సన్మానరావు, జంజిరాల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, రాంచందర్, కుమార స్వామి, కేదారి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: మేడే స్ఫూర్తితో లేబర్‌కోడ్‌ల రద్దుకు పోరాడుదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్పీఎం పాతగేటు ముందు సిర్పూర్ పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కూశన రాజన్న, మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శంకరమ్మ, విద్యుత్ కార్యాలయం ముందు రాయుడు చంద్రశేఖర్, సర్‌సిల్క్ ఏరియాలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గౌస్ తదితరులు మేడే జెండాలు ఆవిష్కరించారు. అనంతరం బాలభారతి పాఠశాల నుంచి కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, నాయకులు శంకర్, చంద్రన్న, రవి, మధు, వినోద, అరుణ, పంచశీల, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శాంతికుమార్, రాజ్‌కమలాకర్ రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చాపిలె సాయి తదితరులు పాల్గొన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం 327 ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ఎమ్మాజీ సతీశ్‌కుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్, రామకృష్ణ, పట్టణ నాయకులు రైస్, ప్రవీణ్‌కుమార్, రాంచందర్, కుమారస్వామి, కేదారి, శకుంతల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో మేడే ఘనంగా జరుపుకున్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మండల సీఐటీయూ నాయకులు, కార్మికులు గురువారం 139వ మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీఐటీయూ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు, కార్మికులు సీఐటీయూ జెండా ఎగురవేశారు. మండలంలోని విజయనగర గ్రామంలో వేడుకల అనంతరం చర్చిలో పూజలు చేశారు. నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నాయకులు మోర్లె నగేశ్, రవి, ప్రకాశ్, బానిత్, కరుణాకార్, శంకర్, సంపత్, మధుకర్ పాల్గొన్నారు.



కౌటాల: విజయనగరం గ్రామంలో..



బెజ్జూర్‌లో..



లింగాపూర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆసిఫాబాద్‌అర్బన్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



ఆసిఫాబాద్‌అర్బన్: సీపీఎం కార్యాలయంలో..



ఆసిఫాబాద్‌అర్బన్: విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో..

సౌకర్యాలు కల్పించాలి

బెజ్జూర్: పని ప్రదేశాల్లో కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల ప్రదేశాన్ని సందర్శించారు. మేడే సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు తినిపించారు.

రేషన్ బియ్యం విక్రయాలకు బ్రేక్

- సన్నబియ్యం పంపిణీతో తగ్గిన అమ్మకాలు



కొఠారిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న డీలర్

కెరమెరి: తెలంగాణలో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సన్నబియ్యంతో భోజనం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. గతంలో దొడ్డుబియ్యం సరఫరా చేయడంతో సగం మంది లబ్ధిదారులు వాటిని తినేందుకు ఇష్టపడే వారు కాదు. ఎక్కువగా దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు బయటివారికి విక్రయించేవారు. వ్యాపారులు వాటిని మిల్లులకు తరలించి రిసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించేవారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత నెల నుంచి సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టింది. దీంతో నిరుపేద కుటుంబాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు, 157 గ్రామాలున్నాయి. రేషన్ షాపులు 18 ఉండగా.. బీపీఎల్ కార్డులు 7782, అంత్యోదయ కార్డులు 987 ఉన్నాయి. వీరికి ప్రతీనెల 189 క్వింటాళ్ల బియ్యం అందుతోంది.

ఆగిన అమ్మకాలు..

ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం దొడ్డుబియ్యం అందించడంతో అనేక మంది లబ్ధిదారులు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు విక్రయించేవారు. వ్యాపారులు కిలో బియ్యం రూ. 15 నుంచి రూ.20 కొనుగోలు చేసేవారు. వాటిని మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకునేవారు. దొడ్డు బియ్యం కొనుగోలుకు కెరమెరి అడ్డాగా మారింది. అనేకసార్లు బియ్యం తరలిస్తుండగా పట్టుబడిన సందర్భాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితికి చెక్ పడింది. అయితే కొంతమంది బడాబాబులు సన్న బియ్యాన్ని కూడా విక్రయిస్తున్నారు.

ఇష్టంగా తింటున్నాం..



గతంలో రేషన్ షాపుల్లో దొడ్డుబియ్యం అందించేవారు. తినేందుకు రుచిగా అనిపించేది కాదు. అయిష్టంగానే తప్పక తినేవాళ్లం. కానీ గత నెల నుంచి సన్న బియ్యం ఇస్తుండడంతో ఇష్టంగా తింటున్నాం. పేదలకు సన్నబియ్యం అందించాలనే ప్రభుత్వ నిర్ణయం బాగుంది. – అన్నిబాయి, కల్లెగాం

విక్రయిస్తే చర్యలు



బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. అమ్మిన వారిపై, కొనుగోలు చేసిన వారిపైనా కేసులు నమోదు చేస్తాం. గతంలో దొడ్డు బియ్యం ఇస్తుండడంతో విక్రయించేవారు. కానీ ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీతో విక్రయాలకు చెక్ పడింది. – దత్తుప్రసాద్, తహసీల్దార్

విద్యార్థులకు సన్మానం



వర్షిత్‌ను సన్మానిస్తున్న సిబ్బంది



శ్రీతేజను సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

ఆసిఫాబాద్‌రూరల్: పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం ఎంఈవో సుభాశ్ తన కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా 564 మార్కులు పొందిన మోడల్ స్కూల్ విద్యార్థి వర్షిత్‌ను శాలువాతో సన్మానించారు.

కాగజ్‌నగర్‌రూరల్: పాల్వాయి పురుషోత్తమ రావు (పీపీఆర్) మెమోరియల్ లైబ్రరీలో చదివి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థి గోమాస శ్రీతేజను ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు సన్మానించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినిని ఘనంగా శాలువాతో సన్మానించారు. పట్టణంలోని తీరందాజ్ బస్తీకి చెందిన విజయ్‌కుమార్ కుమార్తె శ్రీతేజ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో చదువుతూ ఎంపీసీలో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించగా, ఆమెను సన్మానించారు.

‘ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా’



సుగుణాదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన: పార్టీ కోసం పని చేసిన ప్రతీ కార్యకర్తకు అన్ని వేళలా అండగా ఉంటామని, మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పిల్లి సుగుణాదేవి మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి హాజరైన సుగుణాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్, భరద్వాజ్, అశోక్, ఆనంద్, మాజీ సర్పంచులు అహల్యాదేవి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపుపై గందరగోళం



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

లింగాపూర్: మండలకేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం గ్రామస్తులు స్థలం కే టాయించడాన్ని అటవీ అధికారులు వ్య తిరేకించారు. సోమవారం స్థలాన్ని రెవె న్యూ అధికారులు పరిశీలించిన నేపథ్యంలో గురువారం ఫారెస్ట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది అక్కడికి వచ్చారు. స్థలం అటవీశాఖ పరిధిలోకి వస్తుందని, ఇక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించడానికి వీలు లేదని గ్రామస్తులకు తెలుపడంతో వారు రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించారు. డిప్యూటీ తహసీలార్ పెద్దిరాజు, ఆర్ఐ ప్రదీప్ స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలం రెవెన్యూ పరిధిలోనే ఉందని చెప్పడంతో అటవీ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

మార్మోగిన హరినామం



హరినామ కీర్తనలు ఆలపిస్తున్న బృందం

చింతలమానెపల్లి: మండలంలోని రవీంద్రనగర్ 1లో రాధా శ్యాంసుందర్ మందిరంలో అఖండ నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 72 గంటల పాటు అఖండ హరినామ సంకీర్తనల ఆలాపన నిర్వహించనున్నారు. గురువారం కార్యక్రమంలో భాగంగా చత్తీస్‌ఘడ్, ఒరిస్సా నుంచి వచ్చిన బృందాలు కీర్తనలు ఆలపించాయి. భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖోల్ మంగల్ ఆదివస్‌తో ప్రారంభించి 3వ తేదిన ముగించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరు కాగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.